కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 21 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 107, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

రెండు రోజుల కోసం... నేడు ఢిల్లీకి రేవంత్

హైదరాబాద్ జూలై20 (నిఘా న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమ వారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేవంత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు, పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ మిగతా2లో..

ఈనెల 25న కేబినెట్ భేటీ

తెలంగాణ బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోద ముద్ర

02

ఏటా జూన్‌లో... జాబ్ క్యాలెండర్

జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్

ప్రభుత్వంలోని ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీలో మార్పులు

తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు

రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ప్రారంభం

సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు లక్ష సాయం

ఉద్యోగ నియామకాల కోసమే ప్రత్యేక రాష్ట్రం

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ప్రాధాన్యత

సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి

హైదరాబాద్ జూలై20(నిఘా న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శని వారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిరదన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ మిగతా2లో..

మా ఎమ్మెల్యేలను బెదిరించారు

కాంగ్రెస్‌లో చేరాలని ఒత్తిడి పెంచారు

రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది

నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు

గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

హైదరాబాద్ జూలై20 (నిఘా న్యూస్): మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయ పెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ విరీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగు తున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న మిగతా2లో..

భారీ వర్షాల నేపథ్యంలో... తెలంగాణ సిఎస్

వీడియో కాన్ఫరెన్స్

కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి

ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

హైదరాబాద్ జూలై20 (నిఘా న్యూస్): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయు గుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో విరీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడిరచారు. ఒడిశా-ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని మిగతా2లో..

లక్ష ఎకరాలకైనా నీరందించని కాళేశ్వరం

మేడిగడ్డ కెసిఆర్ హయాంలోనే కూలింది

నేషనల్ డ్యామ్ సేఫ్టీ సమావేశంలో మంత్రి ఉత్తమ్

న్యూఢిల్లీ జూలై20 (నిఘా న్యూస్): కేసీఆర్ అధికారంలో ఉ ండగానే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రపంచమంతా ఈ వింత చూసిందని అన్నారు. విమర్శలు వచ్చినా దానిని పక్కన పెట్టారని మిగతా2లో..

మనం ఏం సాధించామన్నదే

ప్రధానం

ఢిల్లీలో జగన్ ఏం చేసినా మనకు అనవసరం

అమరావతి, పోలవరం సాధన కోసం గట్టిగా పట్టు

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు

అమరావతి జూలై20 (నిఘా న్యూస్): ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈనెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారం తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం బాబు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంటబెట్టుకుని ఆయా శాఖలకు మిగతా2లో..

హత్యలు దాడులపై... పార్లమెంటులో

గళమెత్తండి

రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయండి

తెలుగుదేశం అరాచకాలపై బుధవారం ఢిల్లీలో ధర్నా

ఎంపిల సమావేశంలో వైఎస్ జగన్

అమరావతి జూలై20 (నిఘా న్యూస్): రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీని అణగదొక్కడం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యం కాదని, పైగా ఈ అరాచక పాలన ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తుందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాల్లో మిగతా2లో..

నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

హైదరాబాద్ జూలై20 (నిఘా న్యూస్): నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ మిగతా2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్ రావును హాజరు పరచండి

లుక్ అవుట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు

ఇంటర్ పోల్ సాయంతో రాష్ట్రానికి రప్పించే యత్నం

నాంపల్లి కోర్టు ఆదేశాలు

హైదరాబాద్ జూలై20 (నిఘా న్యూస్): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి మిగతా2లో..

కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు

అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం

పేదల్లో రాజకీయ చైతన్యం నింపిన ఎన్టీఆర్

రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి

వారికి అన్ని లివిధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్

హైదరాబాద్ జూలై20 (నిఘా న్యూస్): రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో మిగతా2లో..

కుండపోత వర్షాలతో రైతుల గుండె కోత

ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల

పలు జిల్లాల్లో ప్రత్యక్ష చర్యల్లో కలెక్టర్లు

అమరావతి జూలై20 (నిఘా న్యూస్): గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో మిగతా2లో..

ఏటా జూన్‌లో... జాబ్ క్యాలెండర్

(మొదటిపేజీ తరువాయి)

నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకు ముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడిరది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్‌వ్యవస్థీకరించాం.

పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేమ్దైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చ్‌లోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక పక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

రెండు రోజుల కోసం... నేడు ఢిల్లీకి రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

పదవుల పంపకం పూర్తవ్వడంతో మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయ నున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీలే అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండిరగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనే దానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడిరది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

మనం ఏం సాధించామన్నదే ప్రధానం

(మొదటిపేజీ తరువాయి)

చెందిన కేంద్ర మంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు రావాల్సిన నిధులపై భేటీలో చర్చించారు. దిల్లీలో జగన్ ధర్నా చేయనున్నారన్న అంశం భేటీలో ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. జగన్, అతని పార్టీ గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదని పలువురు ఎంపీలు అన్నట్టు తెలుస్తోంది. జగన్ గురించి ఒక్క క్షణం ఆలోచించే సమయాన్ని కూడా రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చించాలని ఓ మంత్రి అన్నట్టు తెలిసింది. దిల్లీలో జగనేం చేస్తారో ముఖ్యం కాదని, మనమేం చేయాలనేదే ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. నేటి సమావేశంలో మంత్రులను కూడా ఎంపీలకు సీఎం జతచేయనున్నారు. పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద మెరుగైన సాయంపై మాట్లాడారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు సంబంధించిన పెండిరగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం తదితర అంశాలపై చంద్రబాబు కీలక సూచనలు సలహాలు ఇచ్చారు.

నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2 వేలకు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీలు ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

హత్యలు దాడులపై... పార్లమెంటులో గళ మెత్తండి

(మొదటిపేజీ తరువాయి)

చర్చించాల్సిన అంశాలపై ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని పార్టీ ఎంపీలకు సూచిం చారు. రాష్ట్రపతి పాలనకు డిమండ్ చేయాలని ఎంపీలకు జగన్ సూచించారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికల పంపాలని తెలిపారు. పోరా టం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడద న్నారు. రేపు అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామన్నారు. బుధవారం ఢల్లీలో నిరసన తెలుపుతామన్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రుల అపాయింట్‌మెంట్లను కోరానని, అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీవిరీద దాడులు చేయడం అనేది ధర్మమా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్త లపై దారుణంగా దాడులు జరుగుతున్నా యన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ఠ. వీడియో దృశ్యాలు చూస్తే, ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయి. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డువిరీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషం. అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థుల కు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది. రషీద్ వైన్‌షాపులో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నా డు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ఎల్లోవిరీడియా సహాయంతో ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోంది. ఏదో బ్రెక్ కాల్చిన ఘటనకు, జరిగిన దారుణహత్యకు ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాలిన బ్రెక్ వైఎస్సార్‌సీపీ వాళ్లది, దీనికి సంబంధించిన కేసు కూడా నమోదయ్యింది. దాన్ని ట్విస్ట్ చేసి నానా తప్పుడు రాతలు రాస్తున్నారని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల విరీద దారుణంగా దాడులు జరగుతున్నాయన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ఠ అన్నారు. వీడియో దృశ్యాలు చూస్తే ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయో తెలుస్తుందన్నారు. ప్రజలంద రూ చూస్తుండగా, నడిరోడ్డువిరీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషమన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది అంటూ మాజీ సీఎం విరుచుకు పడ్డారు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఇప్పటి వరకు 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారన్నారు. వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయన్నారు. తన సొంత పార్లమెంటు నియోజకవర్గంలో, తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేశారన్నారు. టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ప్లాన్‌చేసి దాడులు చేశారని అన్నారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, న్యాయవాది అయిన రెడ్డప్ప ఇంటికి వెళ్తే దాడులు చేశారన్నారు. తప్పులు వారు చేసి తిరిగి వైసీపీ వాళ్లవిరీద కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుందన్నారు. ధర్నా, నిరసన కార్యక్రమానికి సంబంధించి ఒక్కో ఎంపీకి, ఒక్కో బాధ్యత అప్పగించాలని జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.

కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి

తెలిపారు. 2023కి ముందే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండిరచాలి. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా, వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ ల్రైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో... తెలంగాణ సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.

భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.విరీ. వర్షపాతం నమోద్కైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.విరీ. వర్షపాతం నమోద్కైనట్లు అధికారులు వెల్లడిరచారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.విరీ. వర్షపాతం నమోద్కైంది.

వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీనంగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మా ఎమ్మెల్యేలను బెదిరించారు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హెూంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్ కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝుళిపిస్తూ. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్%-%1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ ల్రైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది

ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు.

లక్ష ఎకరాలకైనా నీరందించని కాళేశ్వరం

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ విరీటింగ్ కు హాజరైన ఉత్తమ్, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చర్చించామని చెప్పారు. సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు ఉంటాయన్నారు. ఎన్డీఎస్ ఏలో కాళేశ్వరంపై చర్చించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లు లేవనే కారణంతో మేడిగడ్డ దగ్గర కట్టారన్నారు ఉత్తమ్. తుమ్మడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే ఇంకోలా ఉండేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను ప్రతిపాదించిందన్న ఉత్తమ్, కవిరీషన్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం నిర్మించింది. అందుకోసం హై క్లాస్ లోన్స్ తీసుకొచ్చారని తెలిపారు. కాళేశ్వరం కట్టింది కవిరీషన్ల కోసమేనని మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కాలేశ్వరంతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఏటా 10 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని చెప్పారు. ఆ ప్రాజెక్టు కింద కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదన్నారు ఉత్తమ్.

ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్ రావును హాజరు పరచండి

డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే బలాల

మలక్ పేట్, జూలై 20 (నిఘా న్యూస్): అజాంపుర డివిజన్ లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మలక్ పేట్ ఎమ్మెల్యే మహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల సందర్శించారు. కళాశాల మొత్తం తిరిగి మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మంచి వసతులను కల్పిస్తూ విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్థానికంగా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ మొయిదీన్ అబ్రార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దశల వారిగా సమస్యల పరిష్కారం

యఖత్‌పుర, జూలై 20 (నిఘా న్యూస్): ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని యాకత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో వివిధ ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సమస్యలున్న కార్పొరేటర్ల ద్వారా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.

వ్యర్థాలతో నిండిపోయిన కాలువలు

మొవ్వ, జూలై 20 (నిఘా న్యూస్): మొవ్వ కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు కాలువలు నిండు కుండల నీరు ప్రవహిస్తున్నది. కానీ భీమనది కాలువ గుర్రపు డెక్క నాచు వ్యర్థాలతో నిండిపోయి కాలువ సరిగా ప్రవహించడం లేదు. ఒకవైపు అక్కడే చెత్త వ్యర్థ పదార్థాలు వేయడం, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున అధికారులు వెంటనే నీటి పారుదలకు అడ్డుగా ఉన్న నాచు గుర్రపు డెక్క తీసివేసి రైతులకు అండగా ఉండాలని రైతులు కోరారు.

అచ్చంపేటలో మెగా కార్డియాక్ క్యాంపు

ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ

అచ్చంపేట, జూలై 20 (నిఘా న్యూస్): అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో కేర్ హాస్పిటల్ వారి సారధ్యంలో డాక్టర్ చిక్కుడు అనురాధ సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనురాధ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ మెగా కార్డియా క్యాంపును కేర్ హాస్పిటల్ వారి సారధ్యంలో ఏర్పాటు చేయడమైనది. ఎవరికైనా గుండె ఎముకలు న్యూరో సంబంధిత అటువంటి వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ క్యాంపును ఉన్నటువంటి డాక్టర్లచే చూపించుకొని అత్యవసరమైన చికిత్సలు ఉంటే కూడా కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు,డాక్టర్ మహేష్, కేర్ హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది సాహితీ పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షంలో సైతం అగని అన్నదానం

వేములవాడ, జులై 20 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నిత్య అన్నదానం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం 27వ రోజు సందర్భంగా అన్నర్తులకు, పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రస్టు సభ్యులు తోట రాజేష్, మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ట్రస్టు సభ్యులను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎదండి రాజు, బోనాల రమేష్, వేముల సతీష్, తోట శ్రీకాంత్, బాల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ లో ఐఐఐటీ ఏర్పాటు చేయాలి

- విభజన హామీల అమలుకు కేంద్ర మంత్రి బండి కృషి చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

కరీంనగర్, జూలై 20 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వం 23న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కి రావాల్సిన విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రంపై ఒత్తిడి తేవాలని, విభజన హామీ చట్టం ప్రకారం కరీంనగర్ లో ఐఐఐటీ ఏర్పాటు చేయాలని విభజన హామీ చట్టంలో ఉన్నా, పది సంవత్సరాలు అయినప్పటికీ కరీంనగర్ లో ఐఐఐటీ ఏర్పాటు కాలేదని, కరీంనగర్ జిల్లాకి రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక రాయచూరుకి మంజూరు చేశారని, ఈ బడ్జెట్ లో కరీంనగర్ లో ఐఐఐటీ మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరు అయిన నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, శాతవాహన యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు లేదని, శాతవాహన యూనివర్సిటీ కి 200 కోట్ల నిధులు తీసుకు రావాలని, పార్లమెంట్ పరిధిలో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ లో పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా బడ్జెట్ కేటాయింపుల్లో మంజూరు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐఐటీ, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పిన ఇప్పటికీ అమలు కాలేదని విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని, కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ విద్యార్థి, యువతకు న్యాయం చేయాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

వందల ఎకరాల్లో నీట మునిగిన వరి నారు

మొవ్వ, జూలై 20 (నిఘా న్యూస్): మొవ్వ మండలం అవురిపుడి గ్రామంలో నీట మునిగిన వరి నారు గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మొవ్వ మండలంలోని గ్రామాల్లో కౌలు రైతులు వరి నాట్లు సిద్ధం చేయడానికి నారుమడులు పోసి ఉన్నారు సుమారు 100 ఎకరాలు పైగా వరి నారు నీటి మునిగింది.నీట మునిగిన వరి విత్తనం బిపిటి రకాలు కావడంతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మరో నాలుగు రోజులు నీట మునిగి ఉంటే నారు మడులు పనికిరాకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు. అలాగే మండలంలో చెదురు మదురుగా వరినట్లు వేసి ఉన్నారు. పల్లపు ప్రాంతాల్లో భూములు కూడా నీట మునిగి ఉన్నాయి మండలంలో ప్రధానంగా మంత్రి పాలెం నుండి కాజ వెళ్లే మురుగు డ్రైనేజీలు సంవత్సరాల తరబడి గుర్రపు డెక్క నాచుతో మేట వేసి ఉన్నాయి. ఈ మురుగు పోయిన డ్రైనేజీ మేట వేసి ఉండటం వల్ల నీరు కదలకుండా నిల్వ ఉండటంతో భారీ వర్షాలతో రైతాంగానికి ఈ కష్టాలు తప్పడం లేదు. నూటికి 90 శాతం కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం నష్టపోయిన నారుమళ్ళను అధికారులు పరిశీలించి ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగానికి రైతు భరోసా కేంద్రం ద్వారా వరి విత్తనాలను ఉచితంగా గాని సబ్సిడీ ద్వారా ఇవ్వాలని కోరారు. మండలంలో పేరుకు పోయిన గురపు డెక్క, ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి ఆదుకోవాలని సంబంధిత అధికారులను రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కౌలు రైతు నాయకులు కొడాలి కరుణాకర్ రావు, స్థానిక రైతులు వేణుబాబు శ్రీనివాసరావు రాము తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు మద్దతుగా బిజెపి దీక్ష

సిరిసిల్ల, జులై 20 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ కోసం ఉచిత విద్యుత్ కావాలని, కార్మికులకు ఇవ్వవలసిన 10 శాతం సబ్సిడీ వెంటనే ఇవ్వాలని బిజెపి నేతలు ఒకరోజు దీక్షకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంబడి అమలు చేయాలని, పాత పవర్లూమ్ పరిశ్రమకు సంబంధించి పాత బకాయిలు కట్టాలని ఇచ్చిన బిల్లులు వెంటనే మాఫీ చేయాలని, బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయలు వెంటనే ఏక మొత్తంలో ఒకటేసారి చెల్లించాలని,సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కొత్త ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉంది.ఈ సంక్షోభానికి బతుకమ్మ చీరాల బకాయిలు ఇవ్వకపోవడం వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి లేక కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. కాబట్టి భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తరపున సీఎం రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్తు వెంటనే అమలు చేయాలి వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి కల్పించాలి. అదేవిధంగా కార్మికులు ఆత్మహత్య చేసుకున్న వారికి ప్రభుత్వం వెంటనే తక్షణ పరిహారం చెల్లించాలని కోరారు. ఈ దీక్షా కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆ ఆడే రవీందర్ పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులకు చర్మ వ్యాధి నివారణకు టీకాలు

శ్రీకాకుళం, జూలై 20 (నిఘా న్యూస్): పశువులకు చర్మ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు వేసే కార్యక్రమం జూలై20 నుండి ఆగష్టు 18వ తేది వరకు జరుగుతుందని,దీనిలో భాగంగా వ్యాధి నివారణకు జిల్లాలో పశు సంవర్ధక శాఖ 3.62 లక్షల టీకాలను సర్వం సిద్ధం చేశారని జిల్లా పశు సంవర్ధక సంయుక్త సంచాలకులు డా. వి.జయరాజు తెలిపారు.ప్రజాప్రతినిధి బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డా.మందా. లోకనాధం, కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్, తిలారు పశువైద్యాధికారిడాక్టర్ ఎం.ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో శనివారం కోటబొమ్మాళి మండలంలో ఉచితంగాటీకాలువేయడంజరిగినది.పశుసంవర్ధక సహాయకులు కె.పద్మ, కె.ధర్మారావు, టి. శాంతారావులు తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే అన్ని డివిజన్,మండల కేంద్రాలలో పశువైద్యులకు, సిబ్బందికి అవగాహన కల్పించామని పేర్కొన్నారు.వ్యాక్సిన్లు కూడా ఆయా డివిజన్ కేంద్రాలకు చేర్చామని చెప్పారు.ముద్ద చర్మవ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలను ఆయన వివరించారు. పశువులను ఆశించే కీటకాలైనటువంటి జోరీగలు, రక్తం పీల్చు ఈగలు, దోమలు,కొణుసుల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. వేడి, తేమతో కూడిన వాతావరణం ఉన్న నెలలో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. కొన్నిసార్లు రైతులు వ్యాధి సోకిన పశువులను ఇతర పశువులతో కలపడం వలన, వాటి దాణా పాత్రలను అన్నింటికి కలిపి వినియోగించడం ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది.వ్యాధి పడిన పశువులలో 104ఫీ నుండి 106 డిగ్రీల వరకు జ్వరంతో బాధపడతాయి. కళ్ళ నుంచి నీరు రావడం, ముక్కు నోటి ద్వారా చొంగలు వస్తాయి. శరీరం అంతటా కణతలు, బొడిపెలు, రక్తం కారే పుండ్లు ఏర్పడి ప్రక్కటెముకులు, కాళ్లు, వెన్నుముక, పొదుగు, కనురెప్పలు తదితర భాగాలకు వ్యాపిస్తాయి. వీటి ప్రభావం 7 నుండి 12 రోజుల వరకు ఉంటుంది.మంచి పశువులను వ్యాధి బారిన పడిన పశువుల నుంచి వేరు చేయాలని, పశువైద్యులను సంప్రదించి చికిత్స అందచేయాలని, వ్యాధి తీవ్రతలు బట్టి మందులను వాడాలని, జ్వరం అధికంగా ఉంటే తగిన యాంటీబయాటిక్‌యాంటీఇన్ఫ్లమేటరీఇంజక్షన్లుఇవ్వాలని కోరారు. గుంతలతో కూడిన గాయాలు ఏర్పడితే యాంటీబయాటిక్ తో కూడిన ఆయింట్మెంట్లు వాడాలన్నారు. వ్యాధి బారిన పడిన పశువులను ఇతర ప్రదేశాలకు రవాణా చేయరాదు. సంతలలో క్రయ విక్రయాలను నిలిపివేయాలి.వ్యాధి ప్రభావిత ప్రాంతం నుంచి పశువుల వలస వెళ్లకుండా చూడాలి. కీటకాల నియంత్రణ దోమ తెరలు వినియోగించాలి. పశువుల తొట్టెలు, దాణా పాత్రలు శుభ్రం చేసుకోవాలి. వేపాకుతో ధూపం వేయాలని పాడి రైతులను కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూలై 20 (నిఘా న్యూస్): ఎడతెరిపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదని ఎడతెరిపిలేని వర్షాల కారణంగా డ్రైనేజీలు పొంగి పోయె పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్ గా ఉండాలి. అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు ఏర్పాటు చేసి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

వీది కుక్కల బారినుండి కాపాడండి

వేములవాడ, జులై 20 (నిఘా న్యూస్): వేములవాడలో వీధి కుక్కల బెడద ఎక్కువైందని వీధి కుక్కలు కరవడం వల్ల చిన్న పిల్లలు, పెద్దవాళ్ళు ఆసుపత్రి పాలయ్యారని వేములవాడలో వీది కుక్కల బారినుండి పట్టణ వాసులను రక్షించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సీపీఐ కార్యవర్గ సభ్యులు కడారి రాములు మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడారి రాములు, మల్లేశం, క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకా నగర్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

చిలుకానగర్, జూలై 20 (నిఘా న్యూస్): చిలుకా నగర్ డివిజన్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు.డివిజన్ లోని చిలుకా నగర్, బీరప్ప గడ్డ ప్రాంతంలో సీసీ రోడ్ల ముఖ్యంగా చిలుకా నగర్ గుట్టపై ఓపెన్ జిమ్ కొరకు, ప్రతి పార్కులో ఓపెన్ జిమ్, చిన్నపిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, బ్యాంక్ కాలనీ పార్కు ప్రహరీ గోడ, గేటును ఏర్పాటు చేయాలని, బీరప్ప గడ్డ ఏడు మెట్ల బావీ, చిల్కానగర్ లోని బావిని శుభ్రపరచి చుట్టుపక్కల ప్రాంతం సుందరీకరణ చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ దశలవారుగా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

నాటిన మొక్కలను కాపాడాలి

జల్పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది

పహాడీషరీఫ్, జులై 10 (నిఘా న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది అన్నారు. జల్పల్లిలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాటిన మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి మనకు రావాలంటే ప్రతి ఒక్కరం బాధ్యతగా ప్రతి ఒక్కరి ఇంటి దగ్గర రెండు మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత కూడా మనమే తీసుకోవాలన్నారు. మన పెద్దలు చెప్పేవాళ్ళు వృక్షో రక్షతి రక్షితః అని వృక్షాలను మనం రక్షిస్తే ఆ వృక్షాలు మనల్ని మన రేపటి తరాలని కాపాడతాయి కావున ప్రతి ఒక్కరం మొక్కలు పెంచుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం.రానున్న భావితరాలకు మనం ఇచ్చే గొప్ప బహుమతి చెట్లను పెంచడమేనని అన్నారు. చెట్లు నాటడంతో భావితరాలకు మానవ మనుగడకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి, కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, మేనేజర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ గణేష్ కు సన్మానం

ముస్తాబాద్, జులై 20 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన సిహెచ్ గణేష్ ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వుచ్చుడి బాల్ రెడ్డి, ఆరుట్ల మహేష్, తాడేపు కొమురయ్య, మిరుదొడ్డి భాను,శీల ప్రశాంత్, ఎదునూరి భాను, తాళ్ల విజయ్,ఎద్దండి మహేందర్, తుపాకుల శ్రీనివాస్, బదనకల్ రంజిత్, కుంభాల ప్రశాంత్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

విష జ్వర బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, జులై 20 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో శనివారం రోజున జిల్లా వైద్య అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు. పర్యటనలో భాగంగా విప్ అడ్లురి గ్రామంలో వారం రోజుల నుండి విష జ్వరాలతో బాధపడుతున్న ప్రజలను వారి ఇంటి వద్ద వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పత్తిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి ప్రజలు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయాలని డాక్టర్ సుష్మితకు విప్ అడ్లూరి సూచించారు. ఈ రోజు గ్రామంలో 98 మందిని పరీక్షించి, 62 మంది రోగులకు రక్తనమూనా టెస్టులు చేసి,రోగులకు మందులు పంపిణీ చేశామని డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా పత్తిపాక గ్రామస్తులు విష జ్వరాలతో బాధ పడుతున్నారన్న విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే నేను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాదికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. వర్షాలు కురవడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని,ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ధర్మారం మండలంలో ఎక్కడ వైద్య పరంగా

అవసరం ఉన్న తన దృష్టికి, మండల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వారికి అవసరమైన వైద్య సహాయం వెంటనే అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలనీ, నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ తరపున కూడా గ్రామంలో ఎక్కడ చెత్త లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడానాని మంగళవారం రోజున మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామనారు.ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని మీకు తోడుగా అధికార యంత్రాంగం తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, మలేరియా ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, అడిషనల్ మలేరియా అధికారి ఉమామహేశ్వర్, ఎంపీడీఓ ఐ.ప్రవీణ్ కుమార్, ఎంపీఓ రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం డాక్టర్ ఉప్పులేటి సుస్మిత,హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎం సుజాత గ్రామ పంచాయతీ కార్యదర్శి శిరీష, ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు, ఏఎంసి డైరెక్టర్ బద్దం గంగారెడ్డి, సీనియర్ నాయకులు ఎదుల్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

కళాతపస్వి యెల్ల పోశెట్టి

వేములవాడ, జులై 20 (నిఘా న్యూస్): వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సంస్కృతిక కళాశాల సమాఖ్య కళాకారుల జేఏసీ కమిటీ ముఖ్య కళాకారుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. కళాకారుల జేఏసీ కమిటీ చైర్మన్ కళాతపస్వి ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ధూమ్ ధాం కళాకారులను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. ప్రస్తుతం కళాకారుల కుటుంబాలు రోడ్డున పడి ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వృద్ధ కళాకారులకు వృద్ధాప్య పింఛన్లు రెండు గదుల ఇండ్లను తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నెలకు 20వేల గౌరవ వేతనం అందించాలని ఇందిరమ్మ రాజ్యంలో కళాకారులకు న్యాయం చేయాలని కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జిల్లా సమాఖ్య గౌరవాధ్యక్షులు బొడ్డు రాములు జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య సమాఖ్య కోశాధికారి బుర్రి శంకరయ్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ వేములవాడ అర్బన్ సాంస్కృతిక కళా సంస్థల

ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్ మండల సంస్కృతి కళాశాల కార్యవర్గ సభ్యులు చిలుముల రమేష్ సేవాసంస్థ గౌరవాధ్యక్షులు సోమినేని బాలు కొనరావుపేట మండల సమాఖ్య అధ్యక్షులు నాయని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ముందు అసభ్యకర పదజాలం వాడొద్దు

ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

ముస్తాబాద్, జులై 20 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది.బదిలీపై వచ్చిన నూతన ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్ మాట్లాడుతూ పాఠశాల పట్ల కాని విద్యార్థుల విషయంలో తగు సూచనలు ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు.పిల్లల ముందు వినయంతో కూడిన మంచి మాటలు మాట్లాడుకోవాలని తెలిపారు .అసభ్యకర పదజాలం వాడొద్దని, పిల్లలను స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు.పిల్లల చదువు పట్ల మీ సమయాన్ని కేటాయించాలని కోరారు. అదనపు తరగతి గదులు లేక కొంచం ఇబ్బందిగా ఉందని నూతన భవనం సకాలంలో పూర్తయితే బాగుంటుందన్నారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి బాగా చదివేటట్లు చూడాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు తెలిపారు.నూతన భవనం పూర్తి అయ్యేవరకు ఎస్సీ కాలనీ సంఘ భవనం విద్యార్థుల తరగతి వసతి కొరకు సంఘ సభ్యులతో మాట్లాడి ఏ విషయం

చెబుతామని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో హరిబాబు,శ్రీనివాస్,రాజు, దేవరాజు,పద్మ,మమత, వెన్నెల, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే దేవస్థాన సేవా సమితిలో సభ్యత్వం

అంబర్ పేటలో స్థానికేతరులకు నో ఛాన్స్

అంబర్ పేట్, జులై 20 (నిఘా న్యూస్): అంబర్ పేట దేవస్థాన సేవా సమితికి సంబంధించిన కొత్త సభ్యత్వాన్ని స్థానికులకు మాత్రమే ఇవ్వాలని, స్థానికేతరులకు సభ్యత్వం ఇవ్వవద్దనే నిర్ణయం వివాదానికి దారితీస్తుంది. ఏళ్ల తర్వాత ఎట్టకేలకు కొత్త సభ్యత్వాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చిన దేవస్థాన సేవాసమితి పెద్దలు స్థానికులకు మాత్రమే సభ్యత్వం ఇస్తామనే నిబంధనను విధించడం సర్వత్ర నిరసనలకు దారితీస్తుంది. ఓల్డ్ అంబర్ పేట్ (ప్రస్తుత బాగ్ అంబర్ పేట్ డివిజన్)లోని బస్తీల ప్రజలకు మాత్రమే దేవస్థాన సేవా సమితి కొత్త సభ్యత్వం ఇవ్వాలని, పక్కనే ఉన్న అంబర్ పేట్, గోల్నాక, నల్లకుంట డివిజన్ల పరిధిలోని బస్తీల ప్రజలకు ఇవ్వవద్దనే నిబంధనను అందరూ వ్యతిరేకిస్తున్నారు. 1997,2003లో దేవస్థాన సేవాసమితికి కొత్త సభ్యత్వం ఇచ్చినప్పుడు పాత అంబర్ పేట గ్రామానికి సంబంధం లేని స్థానికేతరులకు సైతం సభ్యత్వాన్ని ఇచ్చారు. అప్పటి ప్రజాప్రతినిధులతో పాటు పటేల్ నగర్,ప్రేమ్ నగర్, న్యూ పటేల్ నగర్, బాపు నగర్, తిరుమల నగర్, మారుతి నగర్, జస్వాల్ గార్డెన్, అలీ కేఫ్,గోల్నాక, చే నంబర్, తిలక్ నగర్, నల్లకుంట తదితర ప్రాంతాలకు చెందిన వారికి సైతం సభ్యత్వాన్ని ఇవ్వడం జరిగింది. అప్పట్లో అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ పులి జగన్, ప్రస్తుత కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ కు, నల్లకుంటకు చెందిన మాజీ కార్పొరేటర్ వనం రమేష్, గోల్నాకాకు చెందిన కత్తుల సుదర్శన్, కత్తుల శ్రీనివాస్, చే నంబర్ కు చెందిన నవీన్ ముదిరాజులతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన మరికొంతమందికి సభ్యత్వాన్ని ఇచ్చారు. అయితే ఈసారి సభ్యత్వం ఇవ్వడానికి దేవస్థాన సేవాసమితి కొత్త నిబంధనను తెరపైకి తెచ్చింది. ప్రతి ఏడాది బోనాల

జాతర సందర్భంగా బలిగంప తిరిగే బస్తీలకు చెందిన ప్రజలకు మాత్రమే ఈసారి కొత్త సభ్యత్వాన్ని ఇస్తామని నిబంధన పెట్టడం అభ్యంతరాలకు దారితీస్తుంది. ప్రతిష్టాత్మకమైన అంబర్ పేట దేవస్థాన సేవా సమితిలో తమకు కూడా సభ్యత్వం లభిస్తుందని ఎంతో కాలంగా ఎదురు చూస్తామని, తీరా కొత్త నిబంధన తమను తీవ్ర నిరాశకు గురి చేస్తుందని చుట్టుపక్కల బస్తీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా భక్తిశ్రద్ధలతో మహంకాళి అమ్మవారిని కొలుస్తామని, తమకు సభ్యత్వం ఇస్తే అమ్మవారి సేవా చేసుకుందామని భావించామని వారు అంటున్నారు. కొత్త సభ్యత్వం ఇస్తామని దేవస్థాన సేవా సమితి ముందుకు రావడానికి తాము హర్షించామని, తీరా చూస్తే తమకు సభ్యత్వం రాదని తెలిసి చింతిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సఫాయి అప్నావో, బిమారీ భగావో కార్యక్రమం ప్రారంభం

మేడిపల్లి, జులై 20 (నిఘా న్యూస్): పరిశుభ్రమైన, వ్యాధి రహిత వాతావరణాన్ని కలిగి ఉండటానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "సఫాయి అప్నావో, బిమారీ భగావో" కార్యక్రమాన్ని మేయర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. స్వచ్ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) ఫేజ్-2లో భాగంగా ముఖ్యంగా వర్షాకాలంలో మెరుగైన పారిశుధ్యం, పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లను క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మన ఇంటితో పాటు మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని తద్వారా సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని డ్రైనేజి, నాలాలతో పాటు చెరువుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే పనులను

చేపట్టాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, రమణ రెడ్డి, కైసర్, వెంకన్న, అనిల్, విఠల్ దుర్గయ్య, యూసఫ్ అలీ, రామ కృష్ణ రావు, పారిజాత శ్యామ్రావు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవాంద్గి సొసైటీలో రుణమాఫీ

సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి

తాండూరు, జులై 20 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంద్గి కార్యాలయంలో శుక్రవారం వరకు 162 మంది రైతులకు రైతు రుణమాఫీ రూపాయలు 78 లక్షల 49 వేలు నేరుగా రైతుల ఖాతాలో జమ అయ్యాయని సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన రైతులకు రైతు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు

ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి

ఉప్పల్, జూలై 20 (నిఘా న్యూస్): బుధవారం రాత్రి మొదలైన వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. అక్కడ, ఇక్కడ అని లేకుండా అన్ని ప్రాంతాల్లో వాన పడుతోంది. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వల్ల నగరంలోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండటంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాగా వానలు రేపటి వరకు కొనసాగనున్నాయి. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయింది. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో డిఆర్ఎఫ్ సహాయంతో ఉప్పల్, మల్లాపూర్, నాచారం నయారా పెట్రోల్ బంక్ జనప్రియ బస్టాప్ వద్ద రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో దగ్గరుండి వర్షపు నీరు తొలగించి వాన దారులకు ఇబ్బంది కలుగకుండా చూశారు. ప్రధాన రహదారులపై వరద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాధవి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వాహనదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో డి ఆర్ ఎఫ్ సహాయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

నారాయణపేట సిఐ శివ శంకర్

నారాయణపేట, జూలై 20 (నిఘా న్యూస్): నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు అని సిఐ శివ శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు నారాయణపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరు తెలిపారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదు అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్ళవదు. చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్ నుండి బాసరకు ప్రమాదం: ఇద్దరి మృతి

మనోహరాబాద్, జూలై 20 (నిఘా న్యూస్): మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్లకల్ బంగారమ్మ గుడి వద్ద హైదరాబాద్ నుండి ఆజారావు అనే మహిళ కుటుంబ సభ్యులు బాసరకు దర్శనం నిమిత్తం వెళ్లుచుండగా జరిగిన ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఆ వాహనంలో ఉన్న భాస్కరరావు, మనోజ్ కుమార్, మీనా ధనలక్ష్మి ఇతర కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ వాహనంలో ఏడుగురు పెద్దవారు నలుగురు చిన్నారులు ఉన్నారు. బంగరమ్మగుడి వద్ద మని కుమార్ క వెహికల్ ని అజాగ్రత్తగా నడిపే క్రమంలో డివైడర్ కు ఢీకొట్టగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గల గుంతలో బోల్తాపడింది. వాహనంలో ఉన్న ఆజారావు(55) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మిగతా క్షత గాత్రులను తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకై ఈ ఎస్ ఐ.హాస్పిటల్ ఎర్రగడ్డకు తరలించగా భాస్కర్ రావు (57) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారని మిగత వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతురాలి కొడుకు మంగవెల్లి శిబూకుమార్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

ఎమ్మార్వో కు ముదిరాజ్ ల వినతి పత్రం

మనోహరాబాద్, జూలై 20 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికలల్లో ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ ఇచ్చిన హామీలలో ప్రధానమైనవి ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని 50 సంవత్సరాల వయసు నిండిన ముదిరాజ్ లకు ఆసరా పింఛన్ లు ఇవ్వాలని ముదిరాజ్ కు కో ఆపరేటివ్ సొసైటీకీ 1000 కోట్ల నిధులు ఇవ్వాలని తెలంగాణా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ తరపున మనోహరాబాద్ ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాల్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్, రంగయిపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం దండుపల్లి మాజీ సర్పంచ్ బిక్షపతి పురం గిరిధర్ ముప్పిరెడ్డిపల్లి సాదు సత్యనారయణ కొత్తూరి నర్సింలు సత్యనారాయణ, సాదు వెంకటేష్, సాదు సుధాకర్, జీడిపల్లి కుంటరాజు కుచారం రమేష్, బాను, ముదిరాజ్ కులస్తులు పలువురు పాల్గొన్నారు.

కల్తీ ఆహారంతో రోగాల పాలవుతున్న జనాలు

చోద్యం చూస్తున్న అధికారులు

తూప్రాన్, జూలై 20 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ విచ్చలవిడిగా వెలసిన బిర్యాని హోటల్. తాజాగా గత మూడు నాలుగు రోజుల క్రితం కల్తీ బిర్యానితో 15 మంది అస్వస్థకు గురైన సమాచారం వెలుగులోకి వచ్చింది. హోటల్ యజమానులు నాసిరకం కోళ్ల మాంసాన్ని మేక మాంసాన్ని తీసుకువచ్చి వంటకాలు తయారు చేస్తున్నారు. జనాలు ఆకలికి తాళలేక ఆహారాన్ని సేవించి అస్వస్థకు గురవుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ రంగులు కల్తీ నూనెలతో గుమ గుమలాడించే ఫాస్ట్ ఫుడ్ వంటకాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడు కుంటున్నారు. మున్సిపల్ బైపాస్ లో విచ్చలవిడిగా దాబాలు వెలిసాయి అందులో సైతం కల్తీ, అదేవిధంగా తినుబండారాల దుకాణాలు గప్ చుప్ చాట్ బండారలలో కల్తీ కెమికల్స్ తో బజ్జీల కొట్టుల్లో కల్తీఫామాయిల్ తిను బండారాలను తయారు చేస్తూ జోరుగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీని దృష్ట్యా రాష్ట్రంలో అక్కడక్కడ కల్తీ ఆహారంతో జనాలు దావాఖానాల పాలు అవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. హోటల్ యాజమాన్యాలు డబ్బులు దండుకోవడమే తప్ప ఆరోగ్య స్వచ్ఛమైన అహారంపైన దృష్టి లేకపోవడం సిగ్గుచేటు. ఇలాంటి కల్తీలతో ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతూ చెలగాటన్నీ చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకునే అధికారులు కరువయ్యారు.

అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

బాలాపూర్, జూలై 20 (నిఘా న్యూస్): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వార్డు డివిజన్ లోని అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని చిన్న పిల్లల చేత అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రూప, ఓల్డ్ పాష్ కాలనీవాసులు పార్వతీ, బషీరాబి, మహమ్మద్ అలీ, బాలమణి, వరలక్ష్మి, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గంగపుత్ర ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.బి.లక్ష్మయ్య.

-అంబర్ పేట్, జూలై 20 (నిఘా న్యూస్):

లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

అంబర్ పేట్, జూలై 20 (నిఘాన్యూస్): బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పద్మ శనివారం పర్యటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి అవ్వకుండా ముందు జాగ్రత్తగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఏఈ మనీషా, వర్క్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, సిబ్బంది పిలిపించి వర్షపు నీటి పూడికలను దగ్గరుండి తీయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్, జమ్మి చెట్టు బాలరాజ్, వెంకటరమణ రాజు, శేఖర్, అర్జున్ అప్పు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు విద్యార్థుల బోనాలు

,వేములవాడ జూలై 20 (నిఘా న్యూస్): వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం రోజున తెలంగాణ సాంప్రదాయ పండగ బోనాలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సన్నిధి వేంకట కృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగ గ్రామ దేవత అయిన బద్ది పోచమ్మకి ఘనంగా నిర్వహించారు. సమాజ శ్రేయస్సు కోసం ఆమె ఆశీర్వాదం కోసం నృత్య నైవేద్యాలతో ఆ తల్లులకు సమర్పించామని వెల్లడించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి,ప్రార్థనలు చేసి, సాంప్రదాయ బోనాలు ఆచరించారు.జానపద సంగీత ధ్వనులు మరియు సాంప్రదాయ వంటకాల సువాసనలతో వాతావరణం ఉత్సాహంగా నెలకొందని ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్ అన్నారు. ఈ వేడుకను విజయవంతమైన కార్యక్రమంగా మార్చిన తల్లితండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సాంస్కృతిక వేడుకలు విద్యా అనుభవాన్ని మెరుగు పరచడమే కాకుండా మన విద్యార్థులలో గౌరవం, వైవిధ్యం విలువలను పెంపొందిస్తాయి.

రేవంత్, భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం

రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న కోట వెంకటకృష్ణ

మధిర, జులై 19 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా రూ.లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై శుక్రవారం మండల పరిధి దెందుకూరు గ్రామ సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.ముందుగా దెందుకూరు వైఎస్ఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి వెంకటకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా వెంకట కృష్ణ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టిందన్నారు.ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ అమలవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వూట్ల రాంబాబ, నాగార్జున్,జోసెఫ్,మాధవరావు చిన్న వెంకటేశ్వర్లు, కిషోర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కసార్ల అరుణ్ అధ్వర్యంలో దాదాపు ముప్పై మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

-వేములవాడ, జులై 20 (నిఘా న్యూస్):

కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్

ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తిం, జులై 20 (నిఘా న్యూస్): వనపర్తి జిల్లాలో కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాల వల్ల ఇబ్బందులు, రైతు రుణమాఫీకి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. ఏమైనా సమస్యలు వస్తే కంట్రోల్ రూమ్ నెంబర్లు 08545-220351, 08545-233525.కు ఫోన్ చేయాలని కోరారు. జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు, ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రైతు రుణ మాఫీలో రైతులకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్ లో పరిష్కరించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారం మొత్తంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో మట్టి మిద్దెలు తడిచి కూలిపోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాతబడి శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అదేసమయంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

టీకాలతోనే చిన్నారుల ఆరోగ్యం: డా.ప్రత్యూష

హైదరాబాద్, జూలై 20 (నిఘా న్యూస్): చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలను చిన్నారుల తల్లిదండ్రులు సకాలంలో ఇప్పించాలని డాక్టర్ ప్రత్యూష చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. సీతాఫలమండి కుట్టి వెల్లోడి ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో చిన్నారులకు ఆరోగ్య కార్యకర్తలు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రత్యూష చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు సంతోష్ అంగన్వాడి కేంద్రంలో, ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో, రవీంద్ర నగర్ బస్తీ దవాఖానలో, ఆర్య సమాజంలో ఆరోగ్య కార్యకర్తలు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. వైద్య సిబ్బంది సూచించిన తేదీలలో చిన్నారులకు చిన్నారుల తల్లిదండ్రులు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరి ఇప్పించాలని కోరారు. వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడం వలన చిన్నారులకు కామెర్లు, ధనుర్వాతం, మెదడువాపు, దగ్గు, మొదలగు వ్యాధులు చిన్నారులకు దరిచేరవని చిన్నారుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఓపి విభాగంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందని వెల్లడించారు.

బ్యూటీషియన్ పై మహిళలకు అవగాహన

కరీంనగర్, జూలై 20 (నిఘా న్యూస్): మహిళా బ్యూటీ అసోసియేషన్ జటాయు కాస్మోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బ్యూటీషియన్ పై మహిళలకు శిక్షణ కార్యక్రమం కరీంనగర్ లోని మిత్ర హెూటల్ లో నిర్వహించారు.శనివారం కరీంనగర్ లో ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో 14 జిల్లాల నుండి 200 మంది మహిళలు పాల్గొన్నారు. హైదరాబాదు నుండి వచ్చిన ప్రముఖ ట్రైనర్ లక్ష్మి ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు బ్యూటిషన్ లో ఉన్న క్రెడిట్, స్కిన్ బూస్టర్ స్టడీ,బీబీ లో ఫౌండేషన్ బేస్,స్కిన్ ట్రీట్మెంట్ విత్ బీబీ ఫౌండేషన్,ఆఫ్టర్ కేర్ ఇండికేషన్, జటాయు బాడీ వాష్ ఫేస్ వాష్ లపై అవగాహన కల్పించారు. జటాయు కాస్మోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ చిదిరాల ఉమా ప్రసాద్ మాట్లాడుతూ జటాయు కాస్మోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన బాడీ వాష్ ఫేస్ వాష్ లో సహజ సిద్ధంగా పూలతో పండ్లతో తయారు చేసినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన మహిళా బ్యూటీ అసోసియేషన్ నిర్వాహకులు బుద్ధినేని వాణి,శ్రీకృష్ణ లకు ఝూటాయువ్ స్టమోటిక్స్ ప్రవేట్ లిమిటెడ్ ఎం.డి బండి లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు.

వర్షంలో విద్యుత్ స్తంభాలను తాకవద్దు

మేడ్చల్, జులై 20 (నిఘా న్యూస్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎవరు కూడా కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ 5వ వార్డ్ యువ నాయకులు కుండ భానుచందర్ తెలిపారు. ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భూమి పూర్తిగా తేమగా మారి కరెంటు స్తంభాల దగ్గర కరెంట్ అర్తింగ్, కరెంట్ షార్ట్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కరెంటు స్తంభాల దగ్గరికి ఎవరు కూడా వెళ్లకూడదని కుండ భానుచందర్ అన్నారు. ముఖ్యంగా స5వ వార్డులోని చిన్న పిల్లల తల్లిదండ్రులు పిల్లలను కిరణ షాప్ లకు, స్కూళ్లకు పంపేటప్పుడు కరెంటు స్తంభాల జోలికి వెళ్లకూడదని, ముట్టుకోకూడదని, వారికి చెప్పి అవగాహన కూడా కల్పించాలని కూడా కుండ భానుచందర్ 5వ వార్డు, గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణ పరిధిలోని అందరి తల్లిదండ్రులకు కోరుతున్నట్లు తెలిపారు. అలాగే పొలాలకు వెళ్లే రైతన్నలు కూడా కరెంటు వైర్లను చూసుకొని పొలం పనులకు వెళ్లాలని, చేతులకు హ్యాండ్ గ్లౌజ్, షు, కూడా తప్పకుండా వాడాలని రైతన్నలకు తెలుపుతున్నానని ఆయన అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణంలో ఎక్కడైనా ఇనుప స్తంభాలు ఉంటే వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలు వేస్తే కూడా బాగుంటుందని కుండ భానుచందర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరికి విజ్ఞప్తి చేశారు.

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టరు విడుదల

శాసన సభ్యులు

డాక్టర్.పట్లోళ్ల సంజీవ రెడ్డి

నారాయణఖేడ్, జూలై 20 (నిఘా న్యూస్): నారాయణఖేడ్ ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి. శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ ఒక మంచి కార్యక్రమం అని గత ప్రభుత్వం లో దీనిని మరుగున పడేసారని ఇప్పుడు మన ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు బాధ్యతలు తీసుకున్నాక దీని పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ఐటిఐ తో పాటు, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ కోర్స్ కావాలని అడగడం జరిగిందని అన్నారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అధికారులకు సలహా ఏంటంటే ఇన్నోవేషన్స్ ని గుర్తించడమే కాకుండా ఇంట్రెస్ట్ ఉన్న యువతి యువకులకు వాటిని ప్రోత్సహించే విధంగా లోన్లు సపోర్ట్ అందించే విధంగా చూడాలని కోరారు. తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పరిశోధన చేసినటువంటి యువకులను సన్మానించారు. వారితో సమావేశం ఏర్పాటు చేసి పరిశోధన వివరాలు వాటికి కావాల్సిన సహాయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, వైస్ చైర్మన్ శంకర్ సెట్ టీఎస్ఐసి జిల్లా ఇంచార్జ్ సాయి శ్రీజ, మండల నాయకులు రమేష్ చౌహాన్ దీపక్ రెడ్డి పండరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డా.కొల్లూరికి సేవారత్న అవార్డు

పెడన, జూలై 20 (నిఘా న్యూస్): పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా.కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరొక అరుదైన గౌరవం లభించింది. భారత దేశ మాజీ రాష్ట్రపతి ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ జాతీయ సేవ రత్న అవార్డుకు ఎంపిక. డా.కొల్లూరి చిన్నా నాలుగు దశాబ్దాలుగా పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు అందించిన నిస్వార్థ సేవలను గుర్తించిన విశాఖపట్నంకు చెందిన ప్రతిభ క్రీడ అండ్ సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ అవార్డ్స్ సెలెక్ట్ కమిటీ వారు ఈ అవార్డుకు ఎంపీ చేశారు. ఆగస్టు 11న విశాఖ జిల్లా పౌర గ్రంథాలయంలో 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డా. కొల్లూరి చిన్నా ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ జాతీయ సేవా రత్న అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, పెడన మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, వాసవి సేవాదళ్, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి ప్రతినిధులు, పుర ప్రముఖులు డా.కొల్లూరి చిన్నాను అభినందించారు.

శిల్పారామంలో అలరించిన నృత్య నీరాజనం

ఉప్పల్, జూలై 20 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కనకదుర్గ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రి కూతురు ఏలేశ్వరపు శర్వాని ఆధ్వర్యంలో "నృత్య నీరాజనం" గురు పౌర్ణిమ సందర్భంగా నిర్వహించారు. ఇష్ట దేవత ప్రార్థన, గణేశ పంచరత్న, జతిస్వరం, కుమారి లక్ష్మి - కామాక్షి స్తుతి, వెంకట్ దీక్షితులు - గురు స్తుతి, శారదా - గణేశా కౌతం, శ్రీదేవి- బాలకనకయ్య అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు అలక్ష్మి శంకర్ గాయని శ్రీవల్లి వయోలిన్ విద్వాంసులు సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి

అమ్రాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి కుమార్

అచ్చంపేట, జులై 20 (నిఘా న్యూస్): అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని అమ్రాబాద్ మండల్ యూత్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి కుమార్ కోరారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ. నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి ఎంపీ ఎన్నికలలో అచ్చంపేట పట్టణంలో ఎక్కువ మెజార్టీ రావడానికి ఎంతో కృషి చేశారని అభినందించారు. అచ్చంపేట పట్టణ ఏరియా హాస్పిటల్ లో ఉచిత ఆపరేషన్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యమే తన ధ్యేయంగా పనిచేస్తూ వందలాది ఉచిత ఆపరేషన్ చేసిన ఘనత వందల మందికి పైగా ఆపరేషన్ సక్సెస్ చేసి అచ్చంపేట ప్రజల జీవితంలో సంతోషాన్ని నింపాలని ఆయన అభివర్ణించారు. నల్లమల్ల ప్రాంతాన్ని అభివృద్ధి పైపు నడిపిస్తు రాష్ట్రంలో ప్రజాదరణ పొందుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని ఇమ్మడి కుమార్ కోరారు.

నిందితుడిని తక్షణం అరెస్టు చేయండి

భువనగిరి డీసీపీ ని కలిసిన కుటుంబ సభ్యులు

అడ్డగూడూర్, జులై 20 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన మందుల వంశీ(ఎల్లేశ్) ఆత్మహత్యకు కారకులైన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి తగిన శిక్ష పడేటట్టుగా చేయాలని భువనగిరి డీసీపీ రాజేష్ కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. 25 రోజులుగా ఏ 1ని అరెస్ట్ చెయ్యలేదు. వెంటనే అరెస్టు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు,ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అందీప్, సైదులు, మందుల బిక్షం,మందుల బయ్యన్న, వడ్డె యాదగిరి బెల్లా గిరిబాబు, తదితరులు. యాదాద్రి జిల్లా నాయకులు శివ, రాజు పాల్గొనారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

మేడ్చల్, జులై 20 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన బొల్లి భాగ్యమ్మ కు వచ్చిన 27 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో వుండి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి ఆర్ యస్ నాయకులు సందీప్ గౌడ్,మహేష్ యాదవ్, నాగేష్ ముదిరాజ్, పృథివి తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో యువత శ్రమదానం



దమ్మపేట, జూలై 20 (నిఘా న్యూస్): దమ్మపేట గ్రామానికి చెందిన కొంతమంది యువకులు శనివారం శ్రమదానం నిర్వహించారు. దమ్మపేట మండల కేంద్రంలోని జయలక్ష్మి థియేటర్ వద్ద దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రమాదాలు బారిన పడుతున్నారు. దీనిని గ్రహించిన దమ్మపేట గ్రామానికి చెందిన చిన్నశెట్టి గోపి, గ్రామానికి చెందిన గోళ్ళ గోపికృష్ణ(దిశ గోపి), పిట్టల లాలు ప్రసాద్ వేరే ప్రాంతంలో ఉన్న బ్యారికెట్లను తీసుకువచ్చి, అక్కడ ఏర్పాటు చేసి, ఆ బ్యారికెట్లకు రేడియం స్టిక్కరింగ్ లేకపోవడంతో వాటికి రేడియం స్టిక్కర్లు అతికించి, చిన్న చిన్న గోతులను సిప్స్ తో నింపి ప్రమాదాల జరగకుండా చేశారు. శ్రమదానం చేసే సమయంలో అటుగా వెళ్లే వాహనదారులు యువత చేస్తున్న శ్రమను చూసి అభినందించారు.

నల్లకుంట తిలకనగర్ కు చెందిన గోనె కార్తీక్ రావు, అరుణశ్రీ దంపతుల ఆరేండ్ల కూతురు గోనె నారాయణి కూచిపూడి నృత్య ప్రదర్శన అందర్నీ అలరించింది. శ్రీశైల దేవస్థానం ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్లిన చిన్నారి కూచిపూడి ప్రదర్శన ఇచ్చి అందరిచే శభాష్ అనిపించుకుంది. ఈ సందర్భంగా దేవస్థానం వారు నారాయణి నృత్య ప్రదర్శనకు ముగ్ధులై అభినందించారు. మెమోంటోను బహూకరించారు.

-శ్రీశైలం జూలై 20 (నిఘా న్యూస్):

సెల్ ఫోన్ చోరీ నిందితుడి అరెస్ట్

ఉప్పల్, జూలై 20 (నిఘా న్యూస్): ఆర్టీసీ బస్సులో సెల్ ఫోన్ చోరీకి పాల్పడిన ఓ పిక్ పాకెటర్ ను ఓ ఆర్ఎస్ఐ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఉప్పల్ పోలీసులకు అప్పగించిన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చౌదరిగుడాకు చెందిన ఒకటవ బెటాలియన్ లో పనిచేసే ఆర్ ఎస్ ఐ పి. సాదయ్య సోమవారం ఉదయం చిలుకా నగర్ బస్ స్టాప్ లో ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఉప్పల్ లో దిగుతున్న సమయంలో ఆయన షర్టు జేబులోంచి సెల్ ఫోన్ ను నందనవనం మీర్పేట్ చెందిన దుప్పల రమేష్(35) డిసిఎం డ్రైవర్ దొంగిలించగా వెంటనే ఆర్ఎస్ఐ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ నిందితుడు రమేష్ పై గతంలో నాలుగు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు బి ఎం ఎస్ కింద కేసు నమోదు చేసి నిందితుని అరెస్ట్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

డిఎస్ఎల్ మాల్ వద్ద ఆర్టీసీ కొరియర్ సర్వీస్

రామంతపూర్ జూలై 20 (నిఘా న్యూస్): ఉప్పల్ నుంచి రామంతపూర్ వెళ్లే మార్గంలో డి ఎస్ ఎల్ మాల్ వద్ద ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 వరకు తెరిచి ఉంటుందని, కొరియర్ తరలించడానికి ఆర్టీసీ లాజిస్టిక్ సులువైన మార్గంగా పేర్కొన్నారు. ఈ సేవలను ఉప్పల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

ముస్తాబాద్, జులై 20 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని బత్తిని పర్షరాములు ఇంటి సమీపంలో విద్యుత్ తీగలతో ప్రమాదం జరగకుండా గతంలో తాత్కాలికంగా కర్రను పెట్టడం జరిగింది. వర్షానికి నాని కర్ర విరిగిపోయి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వాలాయి ఈ విషయంపై పలుమార్లు గత సర్పంచ్, సంబంధిత అధికారులకు విద్యుత్ తీగలు ప్రమాదంగా ఉన్నాయని ఎంత చెప్పిన పట్టించుకోలేదని కాలనీవాసులు తెలిపారు. వర్షాకాలం కావడం వలన ప్రమాదం పొంచి ఉందని వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని స్తంభం వేయగలరని కాలనీ వరుసలు కోరారు.

చేపల వేటలో.. మత్స్యకారుడి మృతి బాధాకరం

శ్రీకాకుళం, జూలై 20 (నిఘా న్యూస్): మత్స్యకారులు వేటకు వెళ్లకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. చేపల వేటకు వెళ్లి ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామంలో వేటకు వెళ్లి అలల తాకిడికి శనివారం సూరాడ లక్ష్మణ మృతి చెందిన ఘటన తీవ్రంగా కలిచివేసిందని అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, వేటకు ఎవరూ వెళ్లకుండా చూడాలని అదికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. లక్ష్మణ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

భద్రకాళి శాఖంబారి ఉత్సవంలో భాగంగా శనివారం రంగసాపేట 42 వ డివిజన్ నుండి అమ్మవారి సేవ కార్యక్రమానికి వెళ్లినారు సేవా కార్యక్రమానికి వెళ్లిన కానుగంటి పద్మావతి చిట్ల హేమలత చిట్ల సంధ్య కల్పన భకిస్వరూప అడుప లలిత కందుల సరోజన దేవునూరి రజిత బజ్జూరి రేణుక 25 మంది ఈ సేవా కార్యక్రమంలో 42 డివిజన్ నుండి పాల్గొన్నారు.

-వరంగల్, జూలై 20 (నిఘా న్యూస్):

సమస్యలను సత్వరమే పరిష్కరించండి

తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్

తిరుపతి, జూలై 20 (నిఘా న్యూస్): నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారుజాము నుండి నగరంలో పారిశుద్ధ్య పనులను, పార్కుల నిర్వహణను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కార్పొరేటర్ ఆరణి సంధ్య ప్రజా ఫిర్యాదుల వేదికలో ఇచ్చిన వినతుల మేరకు ఎమ్మార్ పల్లి కూడలి, వైకుంఠపురం ఆర్చి, పార్కు, ఎమ్మార్ పల్లి పోలీసు స్టేషన్, న్యాయవాదుల కాలని, ఈ ఎస్ ఐ హాస్పిటల్, తదితర ప్రాంతాల్లోని డ్రెయినేజీ కాలువలు, త్రాగునీరు సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్ద సంఖ్యలో ప్రజలు వినతులు ఇస్తున్నారని, వాటిని అన్నింటినీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అలాగే మెజర్ గా ఉన్న సమస్యలను తానే స్వయంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా డయేరియా ప్రబలకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామని అన్నారు. త్రాగునీటి సాంద్రత పరీక్షలు, అంగన్వాడీ కేంద్రాల్లో వడ్డించే ఆహారంలో పరీక్షలు ప్రతిరోజూ నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నగరంలో అన్ని డ్రెయినేజీ కాలువల్లో చెత్త తొలగింపు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ప్రజలు కూడా రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వస్తున్న తమ సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. వైకుంఠపురం పార్కుల్లో గ్రీనరీ పెంచాలని, ఆట వస్తువుల మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతీ, తదితరులు ఉన్నారు.

రైతుల ఆత్మగౌరవం కోసమే రుణమాఫీ

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాదె శోభరాణి

వలిగొండ, జూలై 20 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందని తెలిపారు. ఏడు లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రంగల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని ఆమె అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా అన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్ష రూపాయల్లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ అవుతుందని ఆమె చెప్పారు.

కేఎల్ఐ పంపులతో ఆయకట్టుకు నీళ్లు వదలండి

- ఒక్కరోజు ఆలస్యమైన ఒక టీఎంసీ నష్టపోతాం
- పాలమూరు పంపుతో నార్లాపూర్ నింపండి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, జులై 20 (నిఘా న్యూస్): కే ఎల్ ఐ పంపులను ప్రారంభించి ఆయకట్టుకు నీళ్లు వదలాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్ ను ఫోన్ లో విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఒక్కరోజు ఆలస్యమైనా ఒక టీఎంసీ మనం నష్టపోతామని, పైగా కృష్ణకు ఎప్పుడు పై నుంచి నీళ్లు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ప్రతినిధులను, అధికారులను అప్రమత్తం చేసి ఉమ్మడి జిల్లాలోని అన్ని పంపులు ప్రారంభం చేయించేవారని ఆయన గుర్తు చేశారు. అందువల్ల కేఎల్ఐ పంపులను తక్షణం ప్రారంభించి నీళ్లు వదలాలని కోరారు. అదేవిధంగా పాలమూరు పంపుతో నార్లాపూర్ నింపడం ప్రారంభించాలని సూచించారు. ఇందుకు స్పందించిన ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్ వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నకిలీ నోట్ల ముఠా అరెస్ట్

రూ.7 లక్షల 50వేల నకిలీ నోట్లు స్వాధీనం

జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, జూలై 20 (నిఘా న్యూస్): వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూరులో రూ.500 నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ముఠాను గుట్టురట్టు చేసిన పోలీసులు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నారాయణరెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బషీరాబాద్ మండల పరిధిలోని ఇందర్ చేడ్ గ్రామానికి చెందిన మండిగి చంద్రయ్య తాండూరు పట్టణ కేంద్రంలోని అయ్యప్ప నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. నాప రాతి వ్యాపారం చేస్తూ ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాకు చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ మేనేజర్ (ఇతడు గతంలో నేరస్థుడు) ఇచ్చాపూర్ జగదీష్, కొనసీమ జిల్లాకు చెందిన బడుగంటి వీర వెంకటరమణ, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పగలపాటి శివకుమార్ తో ముఠాగా ఏర్పడి 500నోట్ల తయారీ చేయడం, తయారుచేసిన నోట్లను తాండూరు బజార్లో చలామణి చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా నకిలీ నోట్ల ముఠాను అదుపులో తీసుకోవడం జరిగిందని వివరించారు. ఈ ముఠా సభ్యులు కొందరు గతంలో నేరస్తులే అని వెల్లడించారు. ఈ నకిలీ నోట్ల ముఠా మల్కాజ్గిరి లోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ ఆర్ ఎస్ అపార్ట్ మెంట్ లో కంప్యూటర్, కలర్ ప్రింటర్, మానిటర్, సిపియు, తదితర వస్తువులతో నకిలీ నోట్ల తయారు చేసే వారని పేర్కొన్నారు. ఈ ముఠా దగ్గర మొత్తం 7 లక్షల 95 వేల నకిలీ నోట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నకిలీ నోట్ల తయారీ సామాగ్రిని సైతం స్వాధీనం చేసుకొని, నకిలీ నోట్ల ముఠాను అదుపులో తీసుకోవడం జరిగిందని తెలిపారు. చాకచక్యంగా నకిలీ నోట్ల ముఠాను అదుపులో తీసుకున్న పోలీసు బృందాన్ని ప్రశంసించారు. త్వరలో తగిన ప్రోత్సహకాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ

సోమవారం నుంచి అడ్మిషన్ల ప్రారంభం

ఖమ్మం, జులై 20 (నిఘా న్యూస్): బాధ్యతలు స్వీకరించి ఏడాది తిరగకముందే పాలేరు నియోజకవర్గాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనల చేయడం, మున్నేరుకు కరకట్ట నిర్మాణ పనులను ప్రారంభించడం, చెక్ డ్యాంల ఏర్పాటు అదేవిధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పొంగులేటి చొరవ నేపథ్యంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కు ఆదేశాలు ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఏడాది నుంచే కళాశాల అందుబాటులోకి రావాలని ఆ జీవోలో పేర్కొన్నారు. ఈ నెల 22 సోమవారం నుంచి విద్యార్థినీ, విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కూసుమంచిలో కళాశాల ఏర్పాటు పట్ల పాలేరు నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వినాయక హిల్స్ లోని లార్డ్స్ హై స్కూల్ లో శనివారం అషాడం మాసం సందర్భంగా జ్యోతిర్మయి ఆధ్వర్యంలో గోరింటాకు ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ సిద్ధాల బీరప్ప, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

-బాలాపూర్, జూలై 20 (నిఘా న్యూస్):

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

గోల్నాక, జూలై 20 (నిఘా న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎండి అరిఫ్యూజ్ కృషి, కే.మన్నెమ్మ. వి.చంద్రకళ, డి.విజయ, ఎం.గోపాల్ లకు కార్పొరేటర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్

మౌలాలి, జులై 20 (నిఘా న్యూస్): మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో అసంపూర్తిగా ఉన్న పనులకు, మంజూరైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. డివిజన్లో నెలకొన్న వివిధ సమస్యలను జోనల్ కమిషనర్ కు వివరించినట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి దశలవారీగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎస్పీని సన్మానించిన బీఆర్ఎస్ నేతలు

వనపర్తి, జులై 20 (నిఘా న్యూస్): వనపర్తి జిల్లాకు నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన గిరిధర్ ను శనివారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల విషయంలో నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు మాట్లాడుతూ అన్ని విధాలుగా తమకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, కంచెరవి, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, నాయకులు స్టార్ రహీం, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయ్ సాయి రెడ్డి కూతురికి ఊరట

విశాఖపట్నం, జూలై 19 (నిఘా న్యూస్): వైసిపి ఎంపీ విజయసాయిరెడ్డి కూతురు నేహా రెడ్డికి ఊరట లభించింది. విశాఖపట్నంలోని అవ్యాన్ రియల్టర్స్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవద్దని హైకోర్టుఆదేశించింది. నిర్మాణాలను కూల్చివేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ప్రొవిజినల్ నోటీసులు ఇవ్వకుండానే భవనాలు కూల్చేందుకు అధికారులు నోటీసులు జారీ చేశారని ఆమె ధర్మాసనాన్ని ఆశ్రయించారు.

పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై శనివారం బిఆర్ఎస్ నాయకులు గవర్నర్ ను కలిశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ తోకలిసి కదిలిన మేడ్చల్ జిల్లా మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు జిల్లా ఎమ్మెల్యేలు.

-మేడ్చల్, జూలై 20 (నిఘా న్యూస్):

సచివాలయంలో ప్రభుత్వ సలహాదారునిగా ప్రమాణ స్వీకారం చేసిన కేశవరావు కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు చెప్పిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్

-కంటోన్మెంట్, జూలై 20 (నిఘా న్యూస్):

అధికారం కోసం హత్యలను ప్రేరేపిస్తున్న జగన్

రాష్ట్ర తెలుగు యువత నాయకులు రవి నాయుడు

తిరుపతి, జూన్ 20 (నిఘా న్యూస్): రాష్ట్రంలో జరుగుతున్న హత్యలకు ప్రధాన కారణం జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్ర తెలుగు యువత నాయకులు రవి నాయుడు ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తండ్రి చావుతో పార్టీ పెట్టి, బాబాయి హత్యతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో గంజాయిని ఏరులై పారించారని.. ఇందులో భాగంగానే గంజాయి సేవించి యువత హత్యలకు పాల్పడుతున్నారని దీనికి ప్రధాన నిందితుడు జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి అధికార%శీ% కోసం ఎన్ని హత్య లైనా చేస్తారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక యుద్ధం కు తెలుగుదేశం పార్టీకి ఎటువంటి ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో తెలుగు పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

వలిగొండ, జూలై 20 (నిఘా న్యూస్): వలిగొండ మండలంలోని సంగెం లోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్వాడీ బాటలో భాగంగా అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శనివారం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు వారు మాట్లాడుతూ బాలల భవిష్యత్ కోసం రెండునర సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని, ఆరు సంవత్సరాలు నిండిన బాలలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యున్యులు జనార్దన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, మున్నీ, తల్లులు అశ్విని, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

ఓటు ఎంత.. షార్ట్ ఫిలిం విడుదల

మధిర, జులై 20 (నిఘా న్యూస్): మండల పరిధి ఖాజీపురం గ్రామానికి చెందిన యువదర్శకుడు ఎ.ఆర్.సమీర్ హీరోగా నటిస్తూ రూపొందించిన సందేశాత్మక షార్ట్ ఫిలిం ఓటు ఎంత ? శనివారం ఏ ఆర్ సమీర్ టాకీస్ మధిర యుట్యూబ్ ఛానెల్ లో విడుదల అయినది.ఈ చిత్రంలో శ్రీధర్ శర్మ,తన్నీరు చలపతిరావు, అంజి, వై.అనంత్ రామిరెడ్డి ముఖ్యపాత్రల్లో నటించారు.ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ,తాను సమాజానికి ఉపయో గపడే సందేశాత్మక చిత్రాలను నిర్మించటమే తన ఉద్దేశమన్నారు.ఓటు హక్కుకు ఉండే ప్రాధాన్యతను తెలియజేసే ఈ చిత్రాన్ని ప్రజలంతా ఆదరించాలని అయన కోరారు.

అప్రెంటిషిప్ మేళాకు అనూహ్య స్పందన

వరంగల్, జులై 20 (నిఘా న్యూస్): డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్రం, ఆర్డిఎస్డిఈ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రపీన్యూయర్షిప్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా-2024 కు అనూహ్య స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుండి 12 మంది ప్రతినిధులు పాల్గొని 200 మంది అభ్యర్థులను అప్రెంటిస్షిప్ జాబ్ మేళా- 24కు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు 2021-2024 వరకు పూర్తి చేసిన అభ్యర్థులను అప్రెంటిషిప్ కు ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ సమావేశానికి ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బెడదం శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆర్డీఎస్డీఈ ట్రైనింగ్ ఆఫీసర్ కె.విజయకుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అప్రెంటీస్ కాలంలో విద్యార్థులకు ప్రోత్సాహకంగా కేంద్ర ప్రభుత్వ సాంకేతిక శిక్షణ నైపుణ్య సంస్థ ద్వారా ఏడు వేలు నెలకు ఉపకార వేతనంగా శిక్షణ కాలం పూర్తయ్యే వరకు చెల్లిస్తామని వృత్తివిద్య కోర్సులను పూర్తిచేసిన అభ్యర్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని తెలియజేయడం జరిగింది. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన బి. రమేష్, రీడర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్, మాట్లాడుతూ విద్యార్థులందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వము, ప్రైవేట్ రంగాల్లో

ఉపాధి అవకాశాలు పొందాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళా కన్వీనర్ హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి ఏ. గోపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఇలాంటి జాబ్ మేళాలు ఎంతగానో తోడ్పడతాయని, ప్రస్తుతం వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్రెంటీషిప్ మేళా కో కన్వీనర్ కె.మాధవరావు, నోడల్ ఆఫీసర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, వరంగల్ జిల్లా, జనగాం జిల్లా

ఇంటర్మీడియట్ విద్యాధికారి శాగంటి శ్రీనివాస్, ఎస్.ధర్మేంద్ర ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ, పి.దివాకర్ రిటైర్ ప్రిన్సిపల్, ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాల, హనుమకొండ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్. ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్.సవ్వసి శ్రీనివాస్ అధ్యాపకులు ఏం.విష్ణుకాంత్, ఎం.రాజేంద్రప్రసాద్,బి.శంకర్, పి.విజయ్ కుమార్, చౌహాన్, ఖాదర్ బాబా, డి.రవి, ఎం.సమ్మయ్య, ఏ.దిలీప్, కె.రేణుక, పరమేశ్వరి, జయపాల్,భిక్షం, మహేందర్ అధ్యాపకేతర బృందం, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు శాఖాంబరి ఉత్సవం

శాకాంబరి అలంకరణ కూరగాయలతో భారీ ర్యాలీ

వరంగల్, జులై 20 (నిఘా న్యూస్): శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదిహేనవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "ముద్రా" గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని "జ్వాలామాలినీ" అలంకరించి పూజారాధనలు జరిపారు. ముదం లాతీతి ముద్రా, చతుర్దశి తిథికి అధిదేవతయైన అమ్మవారి విభూతి భద్రకాళీ అమ్మవారి భక్తులకు సంతోషాన్ని ప్రసాదిస్తుంది. శనివారం శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవా సమితి, మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు మూడు వేలమంది సేవాసమితి సభ్యులతో వరంగల్ పోచమ్మమైదాన్ నుండి శ్రీ భద్రకాళీ దేవస్థాన వరకు భారీ ర్యాలిగా తరలివచ్చి అమ్మవారికి కూరగాయలు సమర్పించారు. అమ్మవారి అలంకారమునకు సుమారు 6 గంటల వ్యవధి పట్టును. అలంకారము జరుపబడిన పిమ్మట పూజానంతరం ఉదయం 9 గంటల నుండి సర్వ దర్శనమునకు భక్తులు అనుమతింపబడతారు. భక్తుల సౌకర్యార్థం సర్వదర్శనముతో పాటు విశిష్ట దర్శనం, అతిశీఘ్రదర్శనం, ధర్మదర్శనం క్యూలైన్లు యధాపూర్వం ఏర్పాటు చేయడమైనది. ఆదివారం భక్తులకు శ్రీ భద్రకాళీ అమ్మవారి శాకంభరీ విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు ఉండును. ఈ సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకొని చేయవలసిన భద్రతా తదితర ఏర్పాట్లు ప్రభుత్వ శాఖల నుండి జరుపబడుతున్నాయి.

ఔషధ మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్

వరంగల్, జూలై 20 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని తమ ఇండ్లలో తో పాటు పరిసరాల్లో చెట్ల మొక్కలు నాటి సంరక్షించాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలను కోరారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 900 పండ్లు పువ్వులు ఔషధ మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం నాటిన మొక్కలను కాపాడుకున్నట్లయితే మన ఇంటి అవసరాలతో పాటు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఔషధ మొక్కలను ఉపయోగించుకున్నట్లయితేసంపూర్ణఆరోగ్యంగాజీవించగలుగు తున్నారన్నారు. చెట్లు మొక్కలు ఉన్నచోట్ల పచ్చతనంతో నిండి ఉండటం వల్ల ఆ ప్రాంతమంతా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట్ల వర్షం కురవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతుందన్నారు చెట్ల వలన మనకు స్వచ్ఛమైన గాలి లభిస్తుంది అన్నారు. పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి హార్టికల్చర్ అసిస్టెంట్ అనుహ మరుపళ్ళ గౌతం జవాన్ ప్రశాంత్ ఆర్పీలు మాధవి రాధిక సంధ్య రజిత కవిత లావణ్యసౌజన్యశోభరాజేశ్వరి శారద హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం

మేడ్చల్, జులై 20 (నిఘా న్యూస్): మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ లో యూనివర్సల్ 369 చోట కాన్ కరాటే వారి ఆధ్వర్యంలో 72 మంది విద్యార్థిని విద్యార్థులకు కలర్ బెల్ట్ ,బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి కేఎల్ఆర్ వెంచర్ ప్రెసిడెంట్ నరేంద్ర కమిటీ మెంబర్స్ చేతుల మీదుగా బెల్ట్స్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఆగస్టు 11వ తేదీన జరగబోయే అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు వీరందరినీ సెలక్షన్ చేయడం జరిగిందని కరాటే మాస్టర్ సాయికుమార్ తెలిపారు. వీరందరికీ టీం కోచ్ జి అక్షయ జి వరుణ్ తేజ్ మున్నా కుమార్ వీరికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇచ్చి మన రాష్ట్రానికి మన మేడ్చల్ జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

రైతులను మోసం చేసిన రేవంత్

సిడిసి చైర్మన్ కాసాల బుచ్చి రెడ్డి

సంగారెడ్డి, జులై 20 (నిఘా న్యూస్): కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరున జగన్నాటకం ఆడుతుందని సిడిసి చేర్మేన్ కాసాల బుచ్చి రెడ్డి అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అబద్ధాలు ఆడటం లో దిట్ట పేర్కొన్నారు. అధికారం లోకి వచ్చిన తరువాత తమ వక్ర బుద్ధిని చటిందని తెలిపారు.ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లే దని పేర్కొన్నారు.2 లక్షల రుణమాఫీ 40 శాతం రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు సంబరాలు కావని రైతులను ధగ చేస్తున్న సంబరాలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులను మోసం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావ్ రాజీనామా చేయాలని అడగటం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీల్లో ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని తెలిపారు. ప్రతి పంటలకు 500 బోనస్ కల్పించాలని డిమాండ్ చేశారు.

వాహనదారులకు ఇబ్బందిగా మారిన గుంటలు

పారచేత బట్టి గుంటలను పూడ్చిన ఎస్ఐ సంధ్య

మధిర, జులై 20 (నిఘా న్యూస్): గడియ తీరిక లేకుండా అనునిత్యం ఎక్కడ సంఘటన జరిగిన ముందు నిలిచేది పోలీసులే. అలాంటి పోలీస్ డిపార్ట్మెంట్ కు కూడా మానవత్వం ఉందని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య నిరూపించారు. రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా మధిర విజయవాడ ప్రధాన రహదారిలో వరద నీటితో గుంటలు ఏర్పడ్డాయి.దీంతో వర్షపు నీరు గుంటల్లో నిలిచి ఉండటం చేత వాహనదారులు అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నారు.ఆర్ అండ్ బి అధికారుల మరమతులు చేయాల్సి ఉన్నప్పటికీ వారు మరమ్మతులు చేసే అంతవరకు మరిన్ని ప్రమాదాల బారిన వాహనదారులు పడే అవకాశం ఉందని గ్రహించిన ఎస్ఐ సంధ్య మానవతా దృక్పథంతో తానే స్వయంగా మరమ్మతులు చేసేటందుకు తన సిబ్బందితో కలిసి ముందుకు వచ్చారు.మధిర - విజయవాడ ప్రధాన రహదారిలో ఏర్పడ్డ గుంటలను శనివారం టాక్టర్ ద్వారా కంకరు తెప్పించి తానే స్వయంగా పార చేతబట్టి గుంటలను పూడ్చి ఎస్ ఐ సంధ్య అందరికీ ఆదర్శంగా నిలిచారు.

మహిళలు చిన్నారులపై..

నేరాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం

- రాచకొండ సీపీ సుధీర్ బాబు
- కోర్టు మానిటరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఘట్ కేసర్, జులై 20 (నిఘా న్యూస్): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని కోర్టు మానిటరింగ్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు, సమన్లు, వారెంట్ల జారీ సిబ్బందితో రాచకొండ సీపీ సుధీర్ బాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు, సమన్లు, వారెంట్ల జారీ సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ఠ శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పహాడి షరీఫ్ వివాహిత హత్యకేసుతో పాటు ఘట్ కేసర్ లో చిన్నారి అపహరణ కేసులో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి నిందితులకు కఠిన శిక్ష పడేలా పని చేసిన అప్పటి విచారణాధికారి ఏసీపీ లక్ష్మి కాంత రెడ్డి, ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సీపీ సుధీర్ బాబు నేరేడ్ మెట్

లోని రాచకొండ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఘట్ కేసర్ పరిధిలో నమోదైన నాలుగున్నరేళ్ల చిన్నారి అపహరణ, అసభ్య ప్రవర్తన కేసులో ప్రధాన నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపు. ఘట్ కేసర్ పరిధిలో గత ఏడాది జూలై నెలలో నాలుగున్నరేళ్ల చిన్నారి కృష్ణవేణి అపహరణ, అసభ్య ప్రవర్తన సంఘటనపై ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన పోక్సో చట్టం కేసులో కుషాయిగూడలోని మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా పోక్సో కోర్టు నిందితుడు రావూరి సురేష్ రావు(30) దోషిగా నిర్ధారించి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించ బడిందన్నారు. బాధిత కుటుంబానికి లక్ష పరిహారం అందించ బడిందన్నారు. బాధిత చిన్నారిని ఇంటి దగ్గరలో నివసించే వ్యక్తి సురేష్, గతేడాది జులైలో ఘటన జరిగిన రోజు రాత్రి ఎనిమిది గంటల సమయంలో చాక్లెట్ కోసం బయటికి వచ్చిన పాపను అపహరించడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న ఘట్ కేసర్ పోలీసులు తక్షణమే స్పందించి పరిసరాల్లోని అన్ని సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి పాపను అపహరించిన సురేష్ కదలికలను గమనించారు. ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు మొదలు పెట్టారు. చిన్నారిని ఎత్తుకెళ్లిన నిందితుడిని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో అదుపులోకి తీసుకున్న అనంతరం చిన్నారిని రక్షించి క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. గంటల వ్యవధిలోనే తమ బిడ్డను తమ వద్దకు చేర్చినందుకు బాధితులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నిందితుడి కి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి ని అభినందించి సత్కరించారు. రాచకొండ పరిధిలో ఎలాంటి నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని, నేరాలను అదుపుచేసే సంకల్పంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఆడపిల్లలకు, మహిళల భద్రత కోసం రాచకొండ పోలీసులు అహర్నిశలూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించిన కేసులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీ సీ ఆర్ బీ ఎసీపీ రమేష్, ఏసీపీ లక్ష్మికాంత రెడ్డి, ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చెవిరెడ్డికి పిచ్చి పట్టింది

- తండ్రి కొడుకుల పరాజయంతో మతిస్థిమితం కోల్పోయారు
- చెవిలో పువ్వు పెట్టు కోవడానికి ఎవరు సిద్ధంగా లేరు
- ఏ వ్యాపారాలు చేసి వేల ఓట్లు సంపాదించావు చెవన్న
- చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి సుధారెడ్డి

తిరుపతి, జూలై 20(నిఘా న్యూస్): పది సంవత్సరాలు చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉంటూ ఏ వ్యాపారాలు చేయకుండా. వేల కోట్లు ఎలా సంపాదించావని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి ప్రశ్నించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా ముందు శనివారం సుధారెడ్డి, టిడిపి చంద్రగిరి నాయకులతో కలిసి మాట్లాడుతూ గత రెండు రోజులుగా తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రెస్ మీట్‌లు పెడుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మతిస్థిమితం తప్పి పిచ్చి పట్టిందన్నారు. తాము క్వారీస్, ఇండస్ట్రీలతో సంపాదించిన ప్రతి దానికి లెక్క ఉంటుందన్నారు. కానీ చెవిరెడ్డి అవినీతికి లెక్కలు ఉందా అని ప్రశ్నించారు. తన భర్త టెన్త్ క్లాస్ చదివాడని చెవిరెడ్డి విమర్శించడంపై సుధా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేపదే నాలుగు డిగ్రీలు చదివిన నీ కుటుంబాన్ని ఓడించింది. టెన్త్ చదివిన నా బర్తేనని గర్వంగా చెప్పుకున్నారు. ఇలా నెలరోజుల్లో చంద్రగిరి ని అభివృద్ధి బాటలో నడుపుతున్న. నా భర్త నాని టెన్త్ చదివే ఇవన్నీ చేస్తున్నాడని తాము చేస్తున్న సేవే 2029లో కూడా 80వేల ఓట్లతో చంద్రగిరి ప్రజలు గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి హద్దులు మీరి మా ఆర్థిక మూలాలను దెబ్బతీశా డని, ఫైనాన్షియల్ గా చెవిరెడ్డి వలన మేము ఇబ్బంది పడ్డామన్నారు. చెవిలో పువ్వు పెడితే పెట్టించుకోవడానికి.. మా లోకేష్ మీ జగన్ కాదని ఆవులిస్తే పేగులు లెక్క పెడతాడని విమర్శించారు. ఇంతకాలం నీ ఇష్టారాజ్యంగా చంద్రగిరిని ఏలావని నీలా మేము తప్పు చేయమని. రాష్ట్ర పాలకుల కనుసన్నల్లో సేవ చేస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకచత్రాధిపతిగా నీలా అవినీతి చేయడం మాకు తెలియదని మా కూటమి ప్రభుత్వ స్వచ్ఛమైన నిజాయితీ కలిగిన పాలనను అందిస్తుందని గర్వంగా తెలియజేశారు.

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, జూలై 20 (నిఘా న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఆ ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తో మంత్రి అచ్చెన్నాయుడు తుఫాను ప్రభావం,జాగ్రత్తలు తదితర అంశాలపై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సహాయక చర్యలకు అవసరం మేరకు కేంద్ర బలగాలను (ఎం.డి.ఆర్.ఎఫ్) వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలు హుటాహుటిన పరిష్కరించే విధంగా విద్యుత్ సిబ్బంది సమాయత్తం కావాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. నాగావళి, వంశధార నదుల్లో నీటి ప్రవాహం, గొట్టా బ్యారేజీ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

సింహాచలంలో లక్ష్మి నరసింహ స్వామి గిరి ప్రదక్షణ

విశాఖపట్నం, జూలై 20 (నిఘా న్యూస్): సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి కృప గిరి ప్రదక్షిణ భక్తులపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. శనివారం మేయర్ దంపతులు ముడసరిలోవ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముడుసరి లోవ స్కిల్ డెవలప్మెంట్ ప్రాంతంలో సింహాచలం గిరి ప్రదక్షిణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణలో పాల్గొన్నారు.

ఆషాఢమాసం గోరింటాకు సంబరాలు

బాలాపూర్, జూలై 20 (నిఘా న్యూస్)ఽ: మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం నిర్మాణ ప్రాంగణంలో ఘనంగా ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు జరిగాయి. సాంప్రదాయ బద్దంగా గోరింటాకును ముద్దలుగా చేసి మహిళలు ఆనందంగా తమ చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధే వనజ మాట్లాడుతూ పురాణాల్లో గోరింటాకుకు ప్రత్యేక స్థానం ఉందని, హిందూ సాంప్రదాయంలో గోరింటాకు ఎర్రగా పండితే మంచి భర్త వస్తాడని చేతుంటారని అన్నారు. ఇప్పటికే ఆధునిక యుగంలో కూడా మన సాంప్రదాయాలకు విలువనిస్తూ కాపాడుతున్నారని అన్నారు. ఆరెంజ్ కలర్ దుస్తుల్లో మహిళలు పాల్గొని ప్రారంభంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమం అనంతరం దేవస్థానం నందు నిర్వహిస్తున్న లలితా సహస్ర నామ పారాయణం, వాసవీ మాత పారాయణం పఠించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ లోని వివిధ కాలనీల మహిళలు పాల్గొన్నారు.

గోడకూలి వృద్ధురాలి మృతి

బంటుమిల్లి, జూలై 20 (నిఘా న్యూస్): బంటుమిల్లి మండలం, మల్లంపూడి గ్రామానికి చెందిన కర్రీ దానమ్మ (69) శుక్రవారం రాత్రి ఆమె ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మట్టి గోడ కూలి నిద్రిస్తున్న దానమ్మపై పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది శనివారం ఉదయం తన కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఆమె చనిపోయి కనిపించింది. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు విచారణ ప్రారంభించారు దానమ్మకు ఎనిమిది మంది సంతానం అందరికీ పెళ్లిళ్లు అయ్యి ఎవరికి వారు విడిగా స్థిరపడ్డారు దానమ్మ ఒక్కటే ఈ గృహంలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తుంది. ఆమె కుమారుడు కర్రీ వేంకటేశ్వర రావు ఇచ్చిన ఫిర్యాదుపై బంటుమిల్లి ఎస్ఐ వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పాలిటెక్నిక్ కళాశాలలో... ప్రారంభమైన టైప్ రైటింగ్ పరీక్షలు



వేములవాడ, జూలై 20 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ బోర్డు ద్వారా నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు శనివారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. రాజగోపాల్ పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ రాజగోపాల్ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ టైప్ రైటింగ్ ఇనిస్ట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకోసారి ప్రభుత్వం టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం ఇంగ్లీష్, తెలుగు లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ రెండు బ్యాచులు నిర్వహించడం జరిగింది. ఆదివారం యథావిధిగా మరో నాలుగు బ్యాచులు జరుగుతాయి. టైప్ రైటింగ్ ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలలో ఉపాధి పొందడం సులభతరం అవుతుందన్నారు. కంప్యూటర్ పై గంట వ్యవధిలో చేసే పనిని, టైపు పాసైన వారు కేవలం 15 నిమిషాల్లో పూర్తి చేయడం జరుగుతుంది. నిరుద్యోగులే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ పరీక్షలకు హాజరవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు.

సాగర్‌లో ముగిసిన మాన్‌సూన్ రెగట్టా పోటీలు

15వ ఎడిషన్ లో గోవర్ధన్ ట్రిపుల్ ధమాకా

హైదరాబాద్, జూలై 20 (నిఘా న్యూస్): మాన్‌సూన్ రెగట్టా 15వ ఎడిషన్ విజయవంతంగా ముగిసింది. చివరి రోజు, శనివారం హుస్సేన్‌సాగర్‌లో చినుకుల మధ్య సెయిలర్లు పోటీపడ్డారు. ఊహించినట్లుగానే తెలంగాణకు చెందిన గోవర్ధన్ పల్లార, దీక్షిత కొమరవెల్లి చివరి రేసులో సునాయాసంగా దూసుకెళ్లి అండర్-16 ఆప్టిమిస్ట్ బాలుర, బాలికల బంగారు పతకాలు, ట్రోఫీలు సొంతం చేసుకున్నారు. అండర్-16 ఆప్టిమిస్ట్ బాలురు విభాగంలో గోవర్ధన్ పల్లారా మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీని, అత్యంత నిలకడైన సెయిలర్‌గా ఎస్‌హెచ్ బాబు ట్రోఫీని, బాలుర బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దాంతో మాన్ సూన్ రెగట్టాలో అరుదైన ట్రిపుల్ ధమాకా సాధించాడు. బాలుర విభాగంలో మైరూర్‌కు చెందిన ఆకాష్ తంగై, తెలంగాణకు చెందిన రిజ్వాన్ మహ్మద్ వరుసగా రజతం, కాంస్యం గెలుచుకోగా, బాలికల్లో తమిళనాడుకు చెందిన శ్రేయా కృష్ణ రతజం, మధ్యప్రదేశ్‌కు చెందిన షగున్ ఝా కాంస్యం సాధించారు. కాగా, అండర్-18 విభాగంలో ఉత్తమ సింగిల్ హ్యాండర్ ఐఎల్‌సీఏ 4 బాలికల ట్రోఫీని ఒడిశాకు చెందిన అలియా సబ్రీన్ గెలుచుకోగా, బాలుర ట్రోఫీని మధ్య ప్రదేశ్‌కు చెందిన అక్షత్ దోహ్రే కైవసం చేసుకున్నాడు. 29 యిఆర్ అండర్-18 ఉత్తమ డబుల్ హ్యాండర్ ట్రోఫీని టీఎస్‌సీ మైసూర్‌కు చెందిన నిఖిల్ మాండవ్కర్-సత్యం ఝా ద్వయం గెలిచారు. 420అంతర్జాతీయ ఓపెన్ విభాగంలో తెలంగాణకు చెందిన తనుజా కామేశ్వర్-గణేష్ పీర్కట్ల, మధ్యప్రదేశ్ సెయిలర్లు దివయాన్షి మిశ్రా-అనిరాజ్ తొలి రెండు స్థానాలతో స్వర్ణం, రజతం అందుకున్నారు.

కురిసిన వర్షం మురిసిన రైతు

కంగ్టి, జూలై 20 (నిఘా న్యూస్): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం రైతన్నలు అనందం వ్యక్తం చేశారు. కంగ్టిమండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వానలకు పంటలకు జీవం పోస్తున్నాయి. ఎప్పుడెప్పుడా అని వర్షం కోసం ఎదురు చూసిన అన్నదాతలో ఆనందం కనిపిస్తోంది. మృగశిర, ఆరిద్ర, పునర్వసు,కార్తెలు వెళ్లిపోయి, ఈ నెల 19 నుంచి పుష్యమి కార్తె ప్రారంభమైంది. మృగశిర కార్తె మొదట్లో ఒకటి రెండు వర్షాలు కురిసినా భారీవర్షం కురవలేదు. మృగశిర కార్తె, అరిద్ర మొదట్లో కురిసిన వర్షాలకు దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న రైతులు మృగశిర సగం పాదం నుంచి నిన్నటి వరకు పొసి(ఎండుదుక్కి)లో పత్తి, కంది విత్తనాలు విత్తారు. వర్షం కురిస్తే వెంటనే మొలకెత్తుతాయన్న ఆశతో ఉన్నారు. కానీ సమయానికి వర్షం కురవక పోవడంతో మొలకలు ఎండిపోతున్నాయి. అనే బాధ రైతులలో ఉండే 10, 12రోజులుగా అన్నదాతలు వర్షంకోసం ఎదురు చూస్తుండగా శుక్ర శనివారాలు వర్షం కురవడంతో, ఎండుతున్న మొక్కలకు జీవం పోసిందని ఆనందపడుతున్నారు. కంగ్టి మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా ముసురుతో కూడిన వర్షం కురిసింది. కంగ్టి మండలంలో శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు మూడు, నాలుగు దఫాలుగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కురిసిన వర్షానికి అక్కడక్కడ రోడ్ల జలమయం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు సంగారెడ్డిలో జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది.

నా కొడుకు చంపేస్తానని బెదిరిస్తుండు

డీజీపీకి విజ్ఞప్తి చేసిన బాధితుడు కళ్లెం నర్సింహా రెడ్డి

కొంపల్లి, జూలై 20 (నిఘా న్యూస్): ఆస్తి కోసం కన్న కొడుకే ఓ వృద్ధ తండ్రిపై దాడి చేయించాడు. తన కొడుకు కోడలు, వారి బంధువుల నుండి ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని బాధిత తండ్రి కళ్లెం నర్సింహా రెడ్డి తెలంగాణ రాష్ట్ర డిజిపిని కలిసి వేడుకున్నాడు. దోమలగూడకి చెందిన కళ్లెం నర్సింహా కొడుకు చంద్ర శేఖర్ రెడ్డి, కోడలు పద్మలతలు ఆస్తి కోసం పద్మలత తన బావ అయిన కొంపల్లికి చెందిన ఎస్.వి.ఆర్ గార్డెన్స్ యజమాని సాదా నర్సింహారెడ్డితో తనపై దాడి చేయించాడని బాధితు తండ్రి పిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు బషీర్ బాగ్ లో అయన మాట్లాడుతూ మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రోద్భలంతో, అండతో ఆదివారం సాదా నర్సింహా రెడ్డి కుటుంబ గెట్ టూ గెదర్ ఉందని తనను పిలిపించి, మల్లారెడ్డితో పాటు మరో పది మంది పెద్దల సమక్షంలో తనపై తీవ్ర పదజాలంతో దుర్భాషలాడుతూ తలపై దాడి చేసి చితక బాదాడని తెలిపాడు. దీంతో తాను రెండు రోజులు అపోలో హాస్పిటల్లో చికిత్స పొందానని చెప్పారు. తన కొడుకు కోడలు ఆస్తి ఇస్తానని చెప్పినా కూడా వినకుండా ఆకారణంగా దాడి చేసి బెదిరించాడని చెప్పారు. తనకు తన కొడుకు, కోడలు, సాదా నర్సింహారెడ్డిల నుండి ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించేలా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఎమ్మార్వో కార్యాలయంలో సహ చట్టంపై నిర్లక్ష్యం



ఉప్పల్, జూలై 20 (నిఘా న్యూస్): ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ప్రజల పాలిట శాపంగా మారింది. ఉప్పల్ మండల కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాసిల్దార్ నెంబర్ తెలియకుండా పోతుంది. ఏవైనా ఆర్టిఐ కింద అప్లై చేయాలన్న సరైన సమాచారం లేక సమాచార హక్కు చట్టం దుర్వినియోగం అవుతుంది. సమాచార హక్కు చట్టం కింద కార్యాలయానికి సంబంధించిన విషయాలు కానీ, ప్రభుత్వ భూముల వివరాలు తెలుసుకోవడానికి అసంపూర్తిగా ఉన్న వివరాల వల్ల ఎవరు ఏం తెలుసుకోలేక పోతున్నారు. ఉప్పల్ తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు-2005 అసంపూర్తిగా ఉంది. మండల మెజిస్ట్రేట్ నెంబర్ లేదు. దీంతో సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా దరఖాస్తు చేయాలంటే వీలు లేకుండా పోతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని సమాచార హక్కు నోటీసు బోర్డును సవరించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

సనత్ నగర్ సీఐని సస్పెండ్ చేస్తూ సిపి ఉత్తర్వులు

హైదరాబాద్, జూలై 20(నిఘా న్యూస్): నీవు చాలా అందంగా ఉన్నావ్ నేను చెప్పిన చోటికి వచ్చేయ్, అంటూ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పురేందర్ రెడ్డి సస్పెండ్ అయ్యారు.ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కోసం వచ్చిన మహిళతో సీఐ అసభ్యంగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది. అందంగా ఉన్నావు, అక్కడికి రావాలని ఆమెతో చాటింగ్ చేసినట్టు సమాచారం. దీంతో బాధితురాలు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ని ఆశ్రయించింది. సీఐ తనతో చేసిన చాటింగ్ వివరాలను అధారాలతో సహా అందజేసింది. సీఐ పంపిన అసభ్య మెస్సేజీల ఆధారంగా సస్పెండ్ చేస్తూ సీపీ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com